www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం, 25 జూలై 2024 పేజీలు : 4

# మహిళా శక్తి గ్రౌండింగ్‌కు చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** మహిళా శక్తి కార్యక్రమం క్రింద రూపొందించిన 12 రకాల మాడ్యుల్స్ యూనిట్ల గ్రౌండింగ్ కు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శక్తి కార్యక్రమం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళా శక్తి కార్యక్రమం క్రింద పాడి పశువుల, కోళ్ళ ఫారం, ఆహార శుద్ధి కేంద్రాలు, మైక్రో ఎంటర్ప్రైజెస్ మొదలైన 12 రకాల మాడ్యుల్స్ లో రూపొందించిన వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఒకేసారి మహిళా శక్తి కార్యక్రమం అమలు చేయడం కంటే ముందుగా ఒక పైలట్ మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో నిర్దేశిత వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేయాలని, ఇందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగతా2 లో..

## పంచాయతీ విధులను
# కట్టుదిట్టంగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటి సరఫరా పై చర్యలు
- విష జ్వరాలు, డెంగ్యూ వ్యాధి నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి
- అంతర్గాం , పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయాలను తనిఖీ చేసి సంబంధిత పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కేటాయించిన విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం, పాలకుర్తి మండలాలోని ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి గ్రామపంచాయతీ విధుల, మహిళా శక్తి కార్యక్రమం పై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎం లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విష జ్వరాలు అంటు వ్యాధులు డెంగ్యూ జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ప్రతిరోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్డు కు తరలించి కంపోస్ట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనుమతి లేకుండా ఎలాంటి ఇంటి నిర్మాణాలు, లే ఔట్ ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన పనులు చేపట్టాలని, విధులలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండకుండా అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, గ్రాములలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కింద అవేన్యూ ప్లాంటేషన్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలు మేరకు గ్రామాలలో మొక్కలు నాటే ప్రక్రియ వారం,పది రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. అవేన్యూ ప్లాంటేషన్ లో 1.5 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలను మాత్రమే నాటాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు ఎప్పటికప్పుడు ఎంబి రికార్డులలో నమోదు చేసి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

2లో..

- జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



# మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాఠశాల విద్య పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై పెద్దపల్లి, సుల్తానాబాద్,ఓదెల మండలాల మిగతా2 లో..

# మిస్సింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

- శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వొద్దు
- ఇన్వెస్టగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

వివరాలు 2 లో...



# మిస్సింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరేట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో పరిష్కారం, ఎన్డిపిఎస్ యాక్ట్ కేసుల, ఎస్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి మరియు మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారు సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ గారు అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలనీ విచారణలో 'పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడీలు, బీసీలు, సస్పెక్ట్ షీట్లు ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించ దంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచి చారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి ,పెద్దప ల్లి జోన్ సీఐ లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల తనిఖీ నిర్వహించిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. వచ్చే నెల రోజుల వ్యవధిలో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులందరూ ఆంగ్లం, తెలుగు అక్షరాల గుర్తింపు, చదువడం, రాయడం వంటి కనీస విద్యా ప్రమాణాలు పూర్తి స్థాయిలో సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**భద్రాద్రి జిల్లా/ఇల్లందు/జూలై24/అక్షరం న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్, ప్రయోగశాలను పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని నమూనాలను సేకరించి రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అక్కడ నుండి ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి పేషెంట్లకు ఇస్తున్న మందులను, మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్లు అడిగి తెలుసు కున్నారు . అందుబాటులో ఉన్న వ్యాక్సిన్స్ వివరాలను సేకరించారు. డయాలసిస్ యూనిట్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది పేషెంట్లకు డయాలసిస్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ప్రసూతి వార్డును పరిశీలించి అక్కడ ప్రసూతి సమయంలో అందించిన వైద్య సేవల గురించి వారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సిబ్బంది అందరూ



మమ్ములను చాలా మంచిగా చూసుకున్నారని వారు కలెక్టర్ కు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఆదేశించారు. ఆసుపత్రి భవనం లో స్లాబ్ లీకేజీని గుర్తించిన ఆయన కావలసిన మరమ్మత్తులు, ఇతర సదుపాయాలుమరియు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కు సంబంధించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణంలో ఉసిరి, చింత, వెలగ,కరివేపాకు, మునగ మొక్కలు నాటాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, తాసిల్దార్ రవికుమార్ , మెడికల్ సూపర్నెంట్ హర్షవర్ధన్, జనరల్ మెడిసిన్ రామ్ నివాస్, డాక్టర్ బన్సీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
- **గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలి**
- **వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-24 అక్షరం న్యూస్:** వనమహోత్సవం కార్యక్రమం కింద మన జిల్లాలో వివిధ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి మన జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో రోడ్డు పక్కన అవకాశం ఉన్న చోట మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద గతంలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్, అటవీ ప్రాంతాలలో నాటిన మొక్కలను పరిశీలించి, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు,కాల్వలు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ అమలు చేయాలని అన్నారు.. గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫీవర్ సర్వే నిర్వహించి తీరని వ్యాధి లక్షణాలు గల వారిని ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె రవీందర్, వైద్య అధికారులు ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పాడు పశువులు, కోళ్ల పెంపకం, ఆహార శుద్ధి కేంద్రాలు, మైక్రో ఎంటర్ప్రైజెస్ మొదలైన వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారుల అర్హతను మరో సారి ధృవీకరించుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మహిళా సంఘాలకు గ్రేడింగ్ సక్రమంగా అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని, పాఠశాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, పాఠశాలలో రెగ్యులర్ గా కమిటీ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సంధ్యారాణి, అంతర్గాం ఎంపీడీవో అలిమ్, పాలకుర్తి ఎంపిడిఓ శశికళ, అంతర్గాం మండల పంచాయతీ అధికారి అబ్దుల్ వాజిద్ , పంచాయతీ రాజ్ ఏఈ రాజ్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, ఏపిఓ రమేష్, ఎడిఆర్డిఓ రవికుమార్ డిపిఎం నాగేశ్వరరావు పి పి ఎం ఎస్ .నరసమ్మ, పాలకుర్తి ఎపిఎం సదానందం, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మహిళా శక్తి గ్రౌండింగ్‌కు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన మండలాల్లో మహిళా శక్తి కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా అమలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడిని సంబంధిత మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందజేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రవీందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, అదనపు డిఆర్డిఓ, ఏపిఎం లు, మెప్మా సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ మున్సిపల్ కార్యాలయం దగ్గర జన్మదిన ఏర్పాట్లు చేసి కేక్ కట్ చేసి కార్యక్రమంలో నాయకులతో కార్యకర్తలతో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్.

## అనాధ పిల్లలకు ఆర్థిక చేయూత...



**అండకాల్వ (శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, జూలై 24 అక్షరం న్యూస్ :** తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో పాటు కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మానవత్వం చాటుకున్నారు. మండలంలోని ఆశన్నపల్లి గ్రామానికి చెందిన మంద ఐలయ్య ఏడు నెలల క్రితం మరణించిన విషయం తెలిసిందే. ఇటీవల అతని భార్య మంద భాగ్య అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది. వారికి ఒక కుమారుడు అభిలాష్, కుమార్తె మనీషా ఉన్నారు.అనాధ పిల్లలు కావడంతో ఈ విషయం ఆశన్నపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు మంద శ్రీనివాస్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే విజయ రమణారావు ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలను అలాగే మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ 50 కిలోలు బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద వెంకన్న, మంద అన్వేష్, మంద రాజిరెడ్డి, కదురు చిన్న మల్ రెడ్డి, గాజుల మోహన్, పెండ్లి మధుకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ తెలంగాణకు మొండిచేయి

**- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.24 /అక్షరం న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణా రాష్ట్రానికి మొండిచేయి చూపిందని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణా ప్రజలను నిరాశపరిచిందని, బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగస్తులు అసంతృప్తి చెందారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2 గంటల ప్రసంగంలో తెలంగాణా ఊసే ఎత్తలేదని కొత్వాల ఆరోపించారు. తెలంగాణాకు హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలకు నిధులు కేటాయించలేదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్. డి.ఏ మిత్రపక్షాలకు వరాల జల్లు కురిపిస్తూ, ఇతర ప్రతిపక్షాల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని కొత్వాల అన్నారు. ఈ బడ్జెట్ ప్రధాని మోడీకి తెలంగాణాపై ఉన్న ద్వేషానికి తార్కాణం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణాకు నిధులు కేటాయించనందుకు తెలంగాణాకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాలనీ కొత్వాల డిమాండ్ చేసారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలి





**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలి**

**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లో మహిళ సాధికారత కార్యక్రమంలో భాగంగా మహిళ, యువకుల ఆరోగ్య సమస్యల పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, గర్భిణీలు, గర్భస్థ క్యాన్సర్ ఇతర ఆరోగ్య సమస్యలను వివరించారు. ముఖ్యంగా యువతుల ఋతుక్రమ సమస్యలు, శుభ్రతపై అవగాహన కల్పించారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రావూఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆశలత డిప్యూటీ డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న, మెడికల్ ప్రొఫెసర్ శ్రీదేవి, జిల్లా మహిళా సాధికారత నిర్వాహకురాలు దయ అరుణ, పెద్దపెల్లి సిడిపిఓ కవిత, రామగుండం సిడిపిఓ స్వరూప రాణి, బాల రక్షణ భవన్ సుగుణ ,కమలాకర్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సఖి కోఆర్డినేటర్ స్వప్న, డిహెచ్ఈఎం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

**- స్మిత సబర్వాల్ మాటలు పూర్తిగా మానవత్వానికే విరుద్ధం బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.24/ అక్షరం న్యూస్:** దివ్యాంగులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, స్మిత సబర్వాల్ దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక భాధ్యత గల ఐఏఎస్ అధికారి అయివుండి దివ్యాంగుల గురించి మాట్లాడింది పూర్తిగా మానవత్వానికే విరుద్ధమన్నారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే ప్రభుత్వ అధికారి ఈవిధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు.సివిల్ సర్వెంట్ అధికారులంటే వారికి ప్రజల పట్ల ప్రేమ, దయ, కరుణ, సానుభూతి ఉండాలని, సమాజంలో ఏదో అవయవ లోపం వల్ల పుట్టిన దివ్యాంగులకు యూపీఎస్సీ పరీక్షలకు కావాల్సింది మెదడు అని తెలియదా అని ప్రశ్నించారు?.. స్మిత సబర్వాల్ వ్యాఖ్యలు మానవత్వానికే మచ్చ అని ఆమె తక్షణమే క్షమాపణ చెప్పకపోతే ఆమెను మానసిక వికలాంగురాలనే అనుకోవాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఓ అధికారి దివ్యాంగులను కించపరచడం సరికాదని ఇటువంటి వ్యక్తి ఐఏఎస్ ఉద్యోగానికి పనికిరాదని యూపీఎస్సీ ఈమెపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఆమెకు ఇచ్చిన పోస్టులన్ని తీసేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన నేత కేటీఆర్






**- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.24/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్టాన్ని ప్రగతి పథంలో నడిపిన మహా నేత మాజీ పురపాలక శాఖ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్దకేటీఆర్ అని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేటీఆర్ జన్మదినం సందర్భంగా చిన్న పిల్లల,పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కోసి ,మొక్కను నాటారు . ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా ప్రజాప్రస్థానం మొదలై , ఓటమేరుగని జననేతగా రాష్ట్రంలో పేరు సుస్థిరం చేసుకున్నారని, సిరిసిల్ల నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కామన్ మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు ప్రతి ఒక్కరిని మెప్పించి ఒప్పించి రాష్టాన్ని దేశంలోనే నెం.వాన్ గా నిలిపారని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ,ఎండీ. ఖాజా బక్ష్, షరీఫ్, షమీ, బాబు జాని, మజీద్,సూరిబాబు, రాస పెల్లి శ్రీను, మైనుద్దీన్, శ్రీహరి, మధు, పెంటయ్య, మరియు, మహిళలు బిస్మిల్లా బి, వాసుకి, చైతన్య, లక్ష్మి ,నరసమ్మ, కుసుమ ,చంద్రకళ, లక్ష్మి,గాయత్రి, రాజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్టు రైతు బాదితులను ఆదుకోవాలి

**- ప్రాజెక్టుకు గండి పడటానికి కారకులపై చర్యలు తీసుకోవాలి రైతుసంఘం జిల్లా కార్యదర్శి :ముత్యాల విశ్వనాధం**

**- జిల్లా అధికారులకు వినతిపత్రం అందించిన ప్రతినిధు బృందం**




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జులై.24/ అక్షరం న్యూస్:** అశ్వారావుపేట పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడి పంటలు, పంటపొలాలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్యదర్శి ముత్యాల విశ్వనాధం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ప్రతినిధి బృందం ఐడిఓసిలో సంబంధిత జిల్లా అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా విశ్వనాధం మాట్లాడుతూ ప్రాజెక్టుకు గండి పడిన ఘటనలో 'సుమారు 16500 ఎకరాలమేర రైతులు తమ పంటలను నష్టపోయారని, భూముల్లో ఇసుక మేటలు వేయడంతో సాగుకు పనికిరాకుండా పోయాయన్నారు. ప్రాజెక్టుకు గండి పడటానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25000ల నష్టపరిహారం అందించాలని, ఇసుక మేటలు వేసిన భూములను ప్రభుత్వమే మేటలు తొలగించి రైతులకు అప్పగించాలని కోరారు. సమీప గుమ్మడపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన 55 కుటుంబాలు ఎండ్లతోపాటు సర్వస్వము కోల్పోయారని మైదాన ప్రాంతంలో పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురై పత్తి, వరి, వరి నార్లు నీటమునిజ రైతులకు నష్టం వాటిల్లిందని, తక్షణమే సర్వే నిర్వహించి పరిహారం అందించాలని కోరారు. ప్రతినిధు బృందంలో సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వీసం శెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పాషా తదితరులు వున్నారు.

# ఫిర్యాదు చేసేందుకు పోతే బైండోవర్ బెదిరింపులు

**- ములుకనూరు ఎస్సై పై పోలీస్ కమీషనర్ కు పిర్యాదు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 24(అక్షరం న్యూస్):** భూ వివాదంలో గొడవ జరిగితే పిర్యాదు చేసేందుకు ములుకనూరు పోలీస్టేషన్ ను ఆశ్రయిస్తే తనను బైండోవర్ చేస్తానని ఎస్సై బెదిరించినట్లు బాధితుడు వాపోయాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన పాక సంపత్ బుధవారం వరంగల్ పోలీస్ కమీషనర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపాడు. ములుకనూరులో బాధితుడు పాక సంపత్ మీడియాకు తెలిపిన వివరాల మేరకు ముస్తాఫాపూర్ పరిధిలో కొత్తపల్లి తండాకు చెందిన పాక సంపత్ కు అదే గ్రామానికి చెందిన ధరావత్ స్వామి, సంపత్ లకు మధ్య భూమి హద్దుల వివాదం ఉంది. ఈ నెల 3 న భూ పంచాయితీ జరుగుతుండగా



చంపుతామని తనను బెదిరించినట్లు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాడు. కాగా ఎస్సై కొత్తకొండ గ్రామపంచాయతీ పరిధిలోని రంగారెడ్డి తండాకు చెందిన ఓ వ్యక్తిని మధ్యవర్తిగా పంపించి, డబ్బుల కోసం డిమాండ్ చేసినట్లు ఆరోపించాడు. ఈ నెల 13 న పోలీస్ స్టేషన్ కు వెళ్లి మరోసారి ఫిర్యాదు చేయగా ఆన్లైన్ రసీదు ఇచ్చినట్లు తెలిపాడు. భూ వివాదం ఉండగానే ఆ భూమిలో సదరు వ్యక్తులు బోరు వేస్తుంటే అభ్యంతరం తెలిపినందుకు తనను బైండోవర్ చేస్తానని ఎస్సై సాయిబాబు ఫోన్ లో బెదిరించినట్లు చెప్పాడు. తనను ఇబ్బందులకు గురిచేసిన ములుకనూర్ ఎస్సై సాయిబాబు, రంగారెడ్డి తండాకు చెందిన వ్యక్తిపై పోలీసు కమీషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయం పై పోలీస్ ఉన్నతాధికారులకు, ఎల్కతుర్తి సీఐ కి వివరణ ఇచ్చినట్లు ఎస్సై సాయిబాబు తెలిపాడు.

# దివ్యాంగులకు అందించే పెంక్షన్‌లో కేంద్రం వాటా రూ. 300 మాత్రమే

**- వికలాంగులను దివ్యాంగులు అనే పేరు మార్చి చేతులు దులుపుకున్న మోడీ ప్రభుత్వం**

**- కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి విజేపసీ చైర్మన్ :సతీష్ గుండపనేని**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జులై.24/ అక్షరం న్యూస్:** దేశవ్యాప్తంగా సుమారు 5 కోట్ల మంది దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమ%శీ% కోసం బడ్జెట్ లో నిధులు పెంచకుండా అన్యాయం చేసిందని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (విజేఏసీ) చైర్మన్, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో 5శాతం నిధులు కేటాయించాల్సి ఉంటే 0.025శాతం మాత్రమే ఉన్నవని, యాకెస్సిబుల్ ఇండియా వంటి ముఖ్యమైన కార్యక్రమంకు కూడా నిధులు కేటాయింపులు లేవని, నేషనల్ ట్రస్ట్, రెహాబిలిటేషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు నిధుల కోత విధించారని, నేషనల్ ట్రస్ట్ ద్వారా అమలవుతున్న అనేక పథకాలు మధ్యలో ఆగిపోయే అవకాశం ఉందని, ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ స్కీమ్ కోసం నిధులు కేటాయించక పోవడం పెన్షన్ పై ఆధారపడిన వారికి నిరాశ నే మిగిలిందని, 2011నుండి అందించే పెన్షన్ లో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమేనని ,దీన్ని పెంచకుండా మోసం చేసిందని, 2011జనాభా లెక్కలలో గుర్తించిన వికలాంగులలో 3.8 శాతం మంది వికలాంగులకు మాత్రమే పెన్షన్ వస్తుందని, వికలాంగులకు అందరికి వర్తింప చేయడానికి కేంద్రం నిరాకరించిందని, వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని కోర్టు తీర్పులు ఉన్న బడ్జెట్ లో కేటాయింపులు లేవని, మానసిక వికలాంగుల సంరక్షణ కోసం మరిన్ని నిధులు పెంచాలని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం బడ్జెట్ ప్రసంగంలో వికలాంగుల గురించి ఎలాంటి ప్రస్తావన లెవనెట్టలేదని, సమాజంలో అత్యంత వెనకబడిన వికలాంగుల గురించి ఎందుకు ప్రస్తావన లేదని ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయిపులు చూస్తే కేంద్ర ప్రభుత్వానికి వికలాంగుల పట్ల ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుందని, గతంలో ఉన్న వికలాంగులు అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చి మోడీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా చేతులు దులుపుకోవడం బాధాకరమని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సవరణలు చేసి వికలాంగుల సంక్షేమ%శీ% కోసం 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## పేద విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 24 అక్షరం న్యూస్:** తన తల్లి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రాత పుస్తకాలను అందించారు. మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఎంఈఓ పులి మల్లారెడ్డి సతీమణి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్) తల్లి కీర్తిశేషులు పులి నాగమణి జ్ఞాపకార్థం 80 మంది విద్యార్థిని విద్యార్థులకు చేతిరాత పుస్తకాలు, క్రేయాన్స్, పెన్సిల్లు తదితర వస్తువులు అందజేసి విద్యార్థినీ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి వారి తల్లిదండ్రులు కోరుకున్న ఆశయాలను నెరవేర్చాలని మీకు ఎటువంటి సమస్యలు ఉన్నట్లయితే తమరిని సంప్రదించ వలసిందిగా పులి ఇంద్రకరణ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఇలాంటి రాత పుస్తకాలను అందించినందుకు వెన్నంపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్), మోట్లపల్లి మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పల్లవి, మల్లికార్జున్, సుమలత, సుహాసిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమ్య, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 24 అక్షరం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు 48 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యంగా ఐటీ రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని. కేటీఆర్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర నిదానపురం దేవయ్య, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసిలు సువర్ణ చంద్రు, కదులు మానస సతీష్, జెట్టి దేవయ్య, దేవస్థానం డైరెక్టర్ మూడేత్తుల శ్రీనివాస్ యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, తాత సాయి కిరణ్ ,మేడిద రాజ్ కుమార్, పందిళ్ళ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు తర్మల రవి సువర్ణ బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## 28న శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల ఉత్సవం



**పెద్దపల్లి టౌన్ జూలై 24 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్బండ్ సమీపమున శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవం ఈనెల 28వ తేదీ ఆదివారం రోజున ఏర్పాటు చేయడం జరిగినది అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కట్ట మైసమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పట్టణ ప్రజలు పాల్గొని తల్లి శుభ ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధి సలహాదారులు కొండపాక శ్రీనివాసచార్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గండు రంగయ్య బొడ్డుపల్లి అశోక్ బొడ్డుపల్లి లక్ష్మణ్ రాచమల్ల సతీష్ కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.